

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం సమావేశం

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 14 : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంధర్ రావు అలాగే చంద్రశేఖర్ జి ఆదేశాల మేర హైదరాబాద్ నాంపల్లి లోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షులు నాగపురి రాజమౌళి ఆధ్వర్యంలో 33 జిల్లాల జోనల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సెప్టెంబర్ లో సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్న సందర్భంగా 33 జిల్లాలలో మరియు మండలంలో కళాకారుల కమిటీ వేయాలని ఆటపాటల ద్వారా భారతీయ జనతా పార్టీ గౌరవనీయులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమితాషా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి జిల్లాకు మండలాలకు పల్లెలోనే గ్రామాలకు కూడా తెలియజేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయిచడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు పాల్గొన్నారు. తనను ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల జోనల్ అధ్యక్షులు కొల్లూరు యోవనంద్ శాలువాతో సత్కరించడం జరిగింది.ం



## న్యాయవాదులపై దాడి సరికాదు

తొర్రూరు, ఆగస్ట్ 14 వాయిస్ టుడే : నాగర్ కర్నూల్ జిల్లాలో సీనియర్ న్యాయవాది ఎం వేణుగోపాలరావు పై కక్షి దారులు దాడి చేయడాన్ని నిరసిస్తూ తొర్రూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరత్నం మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు చేయడం సరికాదని, దాడికి పాల్పడిన వారి తరపున ఎవరూ న్యాయవాదులు వాదించవద్దని, వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి సంఘటనలు మరోసారి పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. న్యాయవాదుల సంరక్షణ చట్టం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోందని న్యాయవాదులపై ఎవరైనా దాడికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నాగేశ్వర్, ట్రెజరర్ ఉపావతి, న్యాయవాదులు రా సహాయం రఘురామ్ రెడ్డి, వలపు మధుసూదన్, కలువకొలను ప్రవీణ్ రాజు, బి వెంకన్న, శ్రీధర్, విజయ, గణపురం రామకృష్ణ, అశోక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ సత్య శారద

**– జాతీయ జెండాను ఆవిష్కరించనున్న రాష్ట్ర మంత్రి కొండా సురేఖ**

వరంగల్ ( వాయిస్ టుడే ) ఆగష్టు 14 : 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శనివారం అధికారిక వేడుకలు ఖిలా వరంగల్ లోని ఖుష్ మహల్ ప్రాంగణంలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద, శుక్రవారం ఖుష్ మహల్ ప్రాంతంలో ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మరియు అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి సంబంధించిన వేదిక, పరేడ్, సీటింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్, భద్రత, పార్కింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వాతంత్ర్య సమరయోధులు, ఆహ్వానితులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జాతీయ పండుగ కార్యక్రమాన్ని గౌరవప్రదంగా, ఘనంగా నిర్వహించేలా శాఖలన్నీ పరస్పర సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ వై.వి. గణేష్, ఆర్.డి.ఓ సుమ, తాసిల్దార్ ఇక్బాల్ మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## శిశు మందిర్ పాఠశాలలు సంస్కృతి నిలయాలు

**బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 14: శిశుమందిర్ పాఠశాలలు సంస్కృతి సాంప్రదాయాలకు నిలయాలని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలను సందర్శించారు. నూతన ఇన్ఫ్రాస్ట్రక్చర్ తో శిశుమందిర్ పాఠశాల పునః ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, చిన్నయ్య, కౌన్సిలర్ లు గంజి రాజు, కూన శశాంక్, జింక సూరి, విఠల్, నరేష్, ఒడిసెల అర్జున్, సాత్విక్,ఈశ్వర్, మాజీ కౌన్సిలర్ భూపతి రెడ్డి, నాయకులు అల్లం భాస్కర్, జుట్టు దినేష్, తో పాటు పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు ఆదర్శనీయం: డాక్టర్ సోమరాజు దొర

**– ఘనంగా నేతాజీ యువజన సంఘం 34వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**– ఎస్.జె.కె.అహ్మద్‌ను ఘనంగా సన్మానించిన నాయకులు**

**– సంఘం కార్యాలయంలో సందడి**



పాల్వంచ ఆగస్టు 14 (వాయిస్ టుడే) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ: నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలను యువత ఆదర్శంగా తీసుకొని సమాజ సేవకు పాటుపడాలని పాల్వంచ ప్రముఖ వైద్యులు డాక్టర్ సోమరాజు దొర పిలుపునిచ్చారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధిలోని వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో 34వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ సోమరాజు దొర హాజరై సంఘం సభ్యులతో కలిసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నివాళులర్పించి, కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె.అహ్మద్ ను నాయకులు, సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డాక్టర్ సోమరాజు దొర మాట్లాడుతూ.. నేతాజీ యువజన సంఘాన్ని స్థాపించి 33 ఏళ్లుగా నిరుపేదలు, బాధితులు, నిస్సహాయులకు అండగా ఎస్.జె.కె. అహ్మద్ అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని కొనియాడారు. ముఖ్యంగా కరోనా విపత్కర సమయంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో పేదలు, నిరాశ్రయులకు అందించిన సేవలు అభినందనీయమన్నారు. "మానవ సేవే మాధవ సేవ" అనే నినాదంతో ఎటువంటి స్వార్థం లేకుండా నిరుపేదలు, బాధితులు, పీడితులు, నిస్సహాయులకు అండగా నిలుస్తూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. నేతాజీ యువజన సంఘంతో తనకు ఎంతోకాలంగా అనుబంధం ఉందని డాక్టర్ సోమరాజు దొర తెలిపారు. సంఘం నిర్వహించే ప్రతి సేవా కార్యక్రమంలోనూ భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతోషంగా ఉంటుందని, తాను కూడా నేతాజీ యువజన సంఘం కుటుంబ సభ్యుడినేనని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమాలకు తనను ఆహ్వానిస్తూ సమాజ సేవలో భాగస్వామిని చేస్తున్న అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ కాల్వ దేవదాసు, సీనియర్ వైద్యులు డాక్టర్ నామ బుచ్చయ్య, పాల్వంచ కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, జనతా ఫౌండేషన్ జాయింట్ సెక్రటరీ సయ్యద్ అక్బర్, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బుడగం నాగేశ్వరరావు, సమగ్ర అభివృద్ధి వేదిక అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్, టీ.యు.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎండి మంజూర్, జమే మజీద్ కమిటీ జాయింట్ సెక్రటరీ ఎస్.కె.అక్బర్, జానపద కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు గద్దర్ భాష, టీ.వి.పి.ఎస్ పాల్వంచ మండల అధ్యక్షుడు ఎస్.ఏ.నయీమ్, రిటైర్డ్ సిఐ జారే బిక్షం,స్థానికులు చిమ్మి నాయుడు, సక్రు, బాబర్, ఓం ప్రకాష్, అచ్చయ్య నాయక్, లక్ష్మీ నాయుడు, సయ్యద్ నూర్జహాన్ పర్వీన్, టి.వరలక్ష్మి, టి.రాణి, కె.జీవమ్మ, మదీనా, సక్కుబాయి, భానుమతి, సృజన, తదితరులు పాల్గొన్నారు.



## ముదిగొండలో చైతన్య ఆగ్రో ఏజెన్సీస్ ప్రారంభం

**రైతులకు ఆధునిక సాగుపై అవగాహన.. సదస్సుకు 100 మంది హాజరు**

ముదిగొండ మండలం ఆగస్ట్ 14 (వాయిస్ టుడే) : రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ముదిగొండలో చైతన్య ఆగ్రో ఏజెన్సీస్‌ను ప్రారంభించారు. పునకొల్లు నీరజ, మాజీ మేయర్ ఆధ్వర్యంలో ఏజెన్సీస్ ప్రారంభోత్సవంతో పాటు ఫర్టిలైజర్స్‌పై రైతు సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 100 మంది రైతులు హాజరయ్యారు.

**నాణ్యమైన ఎరువుల వినియోగంపై అవగాహన**

రైతులు పంటలకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగించడం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను ఎంపిక చేసుకోవడం, నేల సారాన్ని పరిరక్షించుకోవడం, పంటల దిగుబడిని పెంచుకోవడం తదితర అంశాలపై సదస్సులో అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చులు తగ్గించుకుని మెరుగైన దిగుబడులు సాధించే అవకాశం ఉందని నిర్వాహకులు తెలిపారు.

**రైతులకు అందుబాటులో సేవలు**

చైతన్య ఆగ్రో ఏజెన్సీస్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, వ్యవసాయ ఉత్పాదకాలు అందుబాటులో ఉంచడంతో పాటు పంటల సాగు, ఎరువుల వినియోగం, పంటల సంరక్షణకు సంబంధించి అవసరమైన సూచనలు అందించనున్నట్లు తెలిపారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రోహిణి ఆగ్రో ఏజెన్సీస్ రాంబ్రహ్మం, శ్రీ వెంకటేశ్వర కమర్షియల్ డిస్ట్రిబ్యూటర్స్ ఆర్. మనోహర్, ఉషశ్రీ నాగేశ్వరరావు, అగ్రి అసోసియేషన్ కృష్ణతులసి చౌదరి, డీలర్లు, అగ్రి ఎంప్లాయీస్, షాప్ యాజమాన్యం, వ్యవసాయ రంగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే) ఆగస్టు 14: కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రాదని భయంతో అవినీతికి పాల్పడుతుందని నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నిర్మల్ లోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. సీఎం మంత్రులపై వస్తున్న అవినీతి ఆరోపణలపై క్యాబినెట్ లో చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ను ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా వాయిదా వేస్తుందన్నారు. ప్రభుత్వ భూమి కేటాయింపు పై సీఎం వివరణ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రావుల రామనాథ్ చెనిగారపు చిన్నయ్య ఒడిస్సెలా అర్జున్ మరియు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోటి 50 లక్షల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఎడ్ బిడ్ తండా, ఎడ్ బిడ్, కిష్టాపూర్ గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే**



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)ఆగస్టు 14: గ్రామ గ్రామాన ఘన స్వాగతం పలికిన ప్రజలు దశల వారిగా గ్రామీణ సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయమని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండాలో 32 లక్షల రూపాయలు నిధులతో నిర్మించనున్న జగదాంబ మాత, సేవాలాల్ ఆలయానికి భూమి పూజ, 40 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనం మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అదేవిధంగా ఎడ్ బిడ్ గ్రామం లో 30 లక్షల నిధులతో నిర్మించనున్న గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసి, 10 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మహిళా సమైక్య భవనాన్ని ప్రారంభించారు. లోకేశ్వరం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, 20 లక్షలతో నిర్మించిన మహిళా సమైక్య భవనాలను ప్రారంభించారు. ముధోల్ మండలంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు వెచ్చించడం జరిగిందని, పనులు సైతం పూర్తి కావడం జరిగిందన్నారు, కనకాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తామన్నారు. దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తానని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్నారు. గత పది సంవత్సరాల కాలంలో ఇండ్ల మంజూరు కాక ప్రజలు ఇబ్బందులు పడ్డ మాట వాస్తవమేనని అందరికీ ఇల్లు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు. మూడు సంవత్సరాల కాలంలో పెద్ద మొత్తంలో నిధులు తేవడం జరిగిందని, రాబోయే రెండు సంవత్సరాల్లో అనుకున్న లక్ష్యం చేరుకునే విధంగా అభివృద్ధి చేపడుతామన్నారు.

## పురుగుమందుల రక్షణపై రైతులకు అవగాహన కార్యక్రమం



సైదాపూర్ (వాయిస్ టుడే): సైదాపూర్ మండలంలోని రాయికల్ గ్రామంలో శుక్రవారం డబ్ల్యూడబ్ల్యూఎఫ్ నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పురుగుమందుల సురక్షిత వాడకం మరియు జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎఫ్ ఎఫ్ ప్రతినిధులు దవయంతి మాట్లాడుతూ. పంటలపై పురుగుమందులను సురక్షితంగా మరియు సరైన రీతిలో ఎలా ఉపయోగించాలో రైతులకు వివరించారు. ప్రభుత్వం మరియు శాస్త్రవేత్తలు సిఫార్సు చేసిన మోతాదులోనే మందులను వాడాలని, మందుల డబ్బాలపై ఉన్న లేబుల్ సూచనలను తప్పనిసరిగా గమనించాలని సూచించారు. ముఖ్యంగా పురుగుమందులు పిచికారీ చేసే సమయంలో రైతులు తమ ఆరోగ్య రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ సామగ్రి (పి పి కిట్లు)ధరించడం ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. వావిలి ఆకుల కషాయం తయారీపై ప్రత్యక్ష ప్రదర్శన రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతులను ప్రోత్సహించడంలో భాగంగా వావిలి ఆకుల కషాయం తయారీ విధానాన్ని రైతులకు ఆచరణాత్మకంగా చేసి చూపించారు. ఈ ప్రకృతి సిద్ధమైన కషాయం తయారీ పద్ధతులు మరియు సహజ పంటల రక్షణ విధానాల వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు విడమరిచి చెప్పారు.ప్రమాదకర పురుగుమందులు (హెచ్ హెచ్ పి) – సురక్షిత ప్రత్యామ్నాయాలు సమాజంలో తీవ్ర ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్న అత్యంత ప్రమాదకర పురుగుమందుల (హెచ్ హెచ్ పి)ల వల్ల కలిగే నష్టాలు, వాటి నుంచి తీసుకోవాల్సిన నివారణ చర్యలు మరియు వాటికి ప్రత్యామ్నాయంగా వాడగలిగే సురక్షిత పద్ధతులపై రైతులకు సమగ్ర అవగాహన కల్పించారు. గ్రామంలో చైతన్య ర్యాలీ కార్యక్రమం ముగింపులో, పురుగుమందుల సురక్షిత వాడకం మరియు హెచ్ హెచ్ పి ల నివారణపై గ్రామంలో చైతన్య ర్యాలీ నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో మరియు రైతుల్లో ఈ అంశంపై నిరంతరం అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఫెసిలిటేటర్లు తిరుపతి, మమత, సోనీలతో పాటు నవక్రాంతి ఎఫ్ పి ఓ ప్రతినిధులు, గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పోలవరం విలీన మండలాలకు కోర్టు ఏర్పాటు చేయాలి

**రంపచోడవరం ఎమ్మెల్యే కు న్యాయవాదుల వినతి**

భద్రాచలం, ఆగస్టు 14 : పోలవరం ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన ముంపు మండలాల్లో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని న్యాయవాదులు కోరారు. భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి కి వినతి పత్రం సమర్పించారు. విలీన మండలాలైన చింతూరు, కూనవరం, విఆర్ పురం, ఎటపాక ప్రజలు న్యాయపరమైన సేవల కోసం చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్న నేపథ్యంలో, ప్రజలకు సత్వరంగా న్యాయం అందుబాటులో ఉండే విధంగా ఎటపాక లేదా చింతూరులో జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే నీ కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొడాలి శ్రీనివాసన్, వైస్ ప్రెసిడెంట్ సున్నం రమేష్, జనరల్ సెక్రెటరీ పూసాల శ్రీనివాసాచారి, జాయింట్ సెక్రెటరీ తాతా లలిత, కల్చరల్ సెక్రెటరీ బండి రాంప్రసాద్, లేడీ రిప్రజెంటివ్ తరుణి, సీనియర్ న్యాయవాదులు పేరాల నాగరాజు, , ఈసంపల్లి శ్రీనివాస్, విజ్జగిరి రవితేజ, వలవల సురేష్ కుమార్, వై. రాజేష్, కోరసా నరేష్, పడిసిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**